
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 7
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం / డిసెంబర్ 02 / 2022
https://vijayamdaily.com





# కొనుగోలు కేంద్రాలేవీ...?

- కూసుమంచి మండలంలో ప్రారంభంకానీ కొనుగోలు కేంద్రాలు
- ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు
- క్వింటాకు 2.50కేజీల తరుగుతో మోసపోతున్నట్లు చెబుతున్న రైతులు
- పట్టించుకుని అధికారులు

**(కూసుమంచి-విజయంన్యూస్):** రైతులు పండించిన వరి ధాన్యంను మొత్తం కొనుగోలు చేస్తామని ఇక పక్క ప్రభుత్వం, మరో వైపు ప్రభుత్వాధికారులు చెబుతుంటే మరో పక్క మండలస్థాయి అధికారులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుతున్నట్లు కనిపిస్తోంది.. అధికారుల పర్యవేక్షణ లోపమో..? నిర్లక్ష్యమో తెలియదు కానీ..? దీని ఫలితంగా కూసుమంచి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను అశ్రయిస్తున్నారు.. తద్వారా తీవ్రంగా నష్టపోతున్నామని, రైతులను అదుకోవాలని కోరుతున్నారు.. అధికారులు పట్టించుకోవాలని, తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్లే కూసుమంచి మండలంలోని మొత్తం 41 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.. అందులో సాగర్ కాలువకట్ట పరిధిలో సుమారు 25 పంచాయతీలు న్నాయి... అయితే కూసుమంచి మండలంలో మొత్తం 22,797 ఎకరాల్లో వరి సాగు చేయగా, 5,45,000 క్వింటాల దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖాధికారిణి ఆర్.వాణి తెలిపారు. అందుకు గాను దిగుబడి వచ్చిన ధాన్యంను కొనుగోలు చేసేందుకు మండలంలో మొత్తం 13 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, అందులో డీసీఎంఎస్ నుంచి మూడు కొనుగోలు కేంద్రాలు, 01 ఐకేపీ కేంద్రం, 9 సోసైటీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులు విభజన చేశారు. అయితే ఇప్పటి వరకు మండలంలో పాలేరులో ఐకేపీ ఆధ్వర్యంలో కేంద్రాన్ని ప్రారంభించగా, 6 కొను గోలు కేంద్రాలను సోసైటీల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మరో మూడు ప్రారంభానికి సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే డీసీఎంఎస్ కు కేటాయించిన కూసుమంచి, కొత్తూరు, నర్సింహులగూడెం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. ముఖ్యంగా ఈ మూడు పంచాయతీలు ఎన్ఎస్పీ పరిధిలో ఉండటం వల్ల పెద్ద ఎత్తున్న వరి సాగు జరుగు తోంది. మండలంలోనే మల్లాయిగూడెం, పెరికసింగారం, రాజుపేట, జక్కేపల్లి తరువాత అంత దిగుబడి వచ్చే గ్రామ పంచాయతీలు అవి. ఇప్పటికే ఆ గ్రామ పంచాయతీల్లో వరి కోతలు ముమ్మరంగా

- మిగతా 2లో

## పోడు భూముల హక్కు పత్రాలను పరిష్కరించాలి

- అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పిగౌతమ్

**ఖమ్మం, డిసెంబర్ 1:** పోడు భూముల హక్కు పత్రాల విషయమై చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో



అధికారులతో పోడు భూముల హక్కు పత్రాల ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 94 గ్రామ పంచాయతీల్లోని 132 ఆవాసాల్లో హక్కుల కోసం 18295 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన, గ్రామ సభల నిర్వహణ పూర్తయినట్లు ఆయన అన్నారు. పోడు భూముల సర్వే, మ్యాప్ తయారీ పూర్తయినట్లు ఆయన తెలిపారు. తదుపరి సబ్ డివిజన్ స్థాయి సమావేశాలు చేపడుతున్నట్లు,

- మిగతా 2లో

## నిబంధనలకు విరుద్ధంగా ర్యాంపు నిర్వహణ

- అడ్డుకున్న గిరిజనులు, గ్రామస్తులు
- నిబంధనలకు విరుద్ధంగా తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి ఇసుక తొలకాలు
- స్థానిక ట్రాక్టర్లు,ముఠాను పెట్టకుండానే బినామీ కాంట్రాక్టర్ తొలకాలు
- ప్రభుత్వ నియమాలను తుంగ్గాలో తొక్కుతు తొలకాలు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్

**బూర్గంపహాడ్, డిసెంబర్ 01(విజయం న్యూస్):** నిబంధనలకు విరుద్ధంగా గిరిజన సొసైటీ సభ్యులతో కాకుండా బినామీ కాంట్రాక్టర్ ఇసుకను లోడ్ చేస్తున్న క్రమంలో నాగినేని

- మిగతా 2లో





## క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయండి: కలెక్టర్

**ఖమ్మం, డిసెంబర్ 1:** జిల్లాలో జీవో నెం. 58, 59 ల ద్వారా క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులతో జీవో 58, 59 దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

- మిగతా 2లో

## పోడు భూముల హక్కు పత్రాలను
# పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. డివిజన్ స్థాయి సమావేశాలు పూర్తి చేసుకొని, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రక్రియను పూర్తి పారదర్శకంగా త్వరితగతిన పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఎఫ్డీవోలు ప్రకాష్ రావు, మంజుల, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు.

# క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయండి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

క్రమబద్ధీకరణ కు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవో 58 క్రింద జిల్లాలో 9,398 దరఖాస్తులు రాగా, 3,350 దరఖాస్తులు ఆమోదించినట్లు జీవో 59 క్రింద 3,620 దరఖాస్తులు రాగా, 1,853 దరఖాస్తులు ఆమోదించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం కల్లా మిగులు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్‌లో ఉన్న ఇంటి నెంబర్లను నమోదుచేయాలన్నారు. నమోదులు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీఓ లు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ర్యాంపు నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రోలు రెడ్డి పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పాత గోమ్మూరు ఇసుక ర్యాంపు గురువారం స్థానిక గిరిజనులను సభ్యులుగా చేర్చకుండానే మరోసారి ప్రారంభించేందుకు బినామీ కాంట్రాక్టర్ ప్రయత్నించడంతో స్థానిక గిరిజనులు అడ్డుకున్నారు. బూర్గంపహాడ్ అదనప ఎస్సై రమణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గిరిజనులు ఆందోళన విషయమై వారితో చర్చించి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవాలని తెలియజేయడంతో గిరిజనులందరినీ సొసైటీలో చేర్చుకోవాలని తమకు ఉపాధి కల్పించాలని పిశాచట్టం ప్రకారం గ్రామ సభ నిర్వహించి సొసైటీ ఆధ్వర్యంలో ర్యాంపు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు దీనిపై సంబంధిత గ్రామ పంచాయతీలో చర్చించి పూర్తిస్థాయి సభ్యత్వాలు నమోదు అయిన తర్వాతనే నిర్వహించాలని కోరారు.

### పాత గిరిజన సొసైటీ సభ్యులకు పూర్తిస్థాయిలో సమాచారం అందించకుండా నూతన సొసైటీని ఎన్నుకోవడం పట్ల విభేదాలు

పాత గిరిజన సొసైటీ సభ్యులకు పూర్తి స్థాయిలో సమాచారం అందించకుండా నూతన సొసైటీని ఎన్నుకోవడం పట్ల విభేదాలతో గొమ్మూరు ర్యాంపుకు ఆటంకం. నిబంధనకు విరుద్ధంగా నాగినేని ప్రోలు పాత గొమ్మూరు ఇసుక ర్యాంపు కొనసాగుతుందని గురువారం ఆందోళన చేపట్టిన గిరిజన సొసైటీ సభ్యులు గ్రామస్తులు. మండల పరిధిలోని నాగినేని ప్రోలు పాత గొమ్మూరు ఇసుక ర్యాంపు నిబంధనలకు విరుద్ధంగా టీఎస్ఎండిసి అధికారులు లేకుండా సీసీ కెమెరాలు లేకుండా,వే బ్రిడ్జి లేకుండా,స్థానిక



గిరిజనులకు స్థానికంగా ఉన్న ట్రాక్టర్లకు ఉపాధి కల్పించకుండా, తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తోలుకొని అమ్ముకుంటున్నారంటూ మండి పడుతున్న గిరిజనలు పదుల సంఖ్యలో ట్రాక్టర్లు తిరుగుతున్నాయని,పాత సొసైటీ సభ్యులు సమాచారం తెలుసుకొని గిరిజనులు పెద్ద ఎత్తున ర్యాంపు దగ్గరకు చేరుకొని ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను ఆపి ఆందోళన నిర్వహిస్తున్నారు విషయాన్ని తెలుసుకున్న బూర్గంపాడు పోలీస్ అధికారులు గొమ్మూరు రాంపు వద్దకు వెళ్ళి ఇసుక ర్యాంపు వద్ద జరుగుతున్న ఆందోళన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు.

నూతనంగా గిరిజనులచే సొసైటీ ఏర్పడి జరుగుతున్న ర్యాంపుపై నూతన సొసైటీగా ఏర్పడ్డ సభ్యులతో పాత సొసైటీ గిరిజన సభ్యులు కలవకపోవడంతో పాత సొసైటీ సభ్యులకు తెలియజేయకుండా నూతన సొసైటీ సభ్యులు ఇసుక ర్యాంపు కొన సాగించడం వల్ల పాత సొసైటీ సభ్యులకు నూతన సొసైటీ సభ్యుల మధ్య చెలరేగిన విభేదాలు గొమ్మూరు ఇసుక ర్యాంపుకు ఎదురైన ఆటంకాలు.ఒకే గ్రామంలో ఉన్న గిరిజనులను ఒకే తాటిపై తీసుకువచ్చి సొసైటీగా ఏర్పాటు చేసి నియమ నిబంధనలతో ఇసుక ర్యాంపు కొనసాగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# కొనుగోలు కేంద్రాలేవి..?

(మొదటి పేజీ తరువాయి)

సాగుతుండగా, రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించగా, కొంత మంది రహదారులపై, ఖాళీ స్థలాల్లో పోసుకుని అరబోసుకుంటున్నారు. అయితే ఇప్పటికే ధాన్యం తీసుకొచ్చి 20 రోజులవుతున్నప్పటికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడకపోవడంతో రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.

### దండుకుంటున్న ప్రైవేట్ వ్యాపారులు

ఒక వైపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం, మరో వైపు వాతావరణంలో మార్పులు వస్తూ చిరు జల్లులు కురుస్తుండగా, ఇంకో వైపు విఫరీతమైన మంచుపడుతుండటంతో రైతులు భయాందోళనకు గురవు



తున్నారు. ఈ క్రమంలో రైతులు ప్రైవేట్ వ్యాపారులను అశ్రయిస్తున్నారు. కాగా ఇదే అసరగా చేసుకుంటున్న వ్యాపారులు క్వింటాకు 2.50 కేజీల చొప్పున తరుగు తీస్తుండగా, ధరను కూడా రూ.100 నుంచి రూ.200 వరకు తగ్గిస్తూ కొనుగోలు చేస్తున్నారు. ఒక వైపు కొనుగోలు కేంద్రాలు లేకపోవడం, ఎప్పుడు కొనుగోలు చేస్తారో తెలియకపోవడం, మరో వైపు వర్షం వచ్చే అవకాశం ఉండటంతో వచ్చినవరకే చాలు అని భావిస్తున్న రైతులు నష్టాలకు వరి ధాన్యంను ప్రైవేట్ వ్యాపారులకు విక్రయాలు చేసుకుంటున్నట్లు రైతులు చెబుతున్నారు.

### అధికారులు పట్టించుకోవడం లేదంటున్న రైతులు

ధాన్యం తీసుకొచ్చి 20 రోజులవుతుందని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను గత ఐదు రోజుల నుంచి వినతి చేస్తున్నామని రైతులు చెబుతున్నారు. అయినప్పటికి మేమంటే మేము కాదని చెబుతూ కనీసం రైతుల గోడును పట్టించుకునే వారే కరువైయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే అధికారులు స్పందించి తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. మరీ అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారా..? వేచి చూడాల్సిందే..?

## డీసీఎంఎస్‌కు కేటాయించినవి మాత్రమే ప్రారంభించలేదు: ఏవో వాణి

కూసుమంచి మండలంలోని 41 పంచాయతీలకు మొత్తం 13 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అందులో 9 సోసైటీ పరిధిలో, 1 ఐకేపీ,3 డీసీఎంఎస్ శాఖలకు కేటాయించామని తెలిపారు. డీసీఎంఎస్ కు కేటాయించిన కేంద్రాలను ప్రారంభించలేదని, ఇప్పటికే చాలా సార్లు ఆశాఖాధికారులతో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే వాటిన ఓపెన్ చేయించి రైతులు తీసుకొచ్చిన ధాన్యంను కొనుగోలు చేస్తామని తెలిపారు.



## రైతుల గోడు పట్టించుకునే వారే లేరు: నిరాయల నాగేశ్వరరావు

కూసుమంచి మండల కేంద్రంతో పాటు ఎన్ఎస్పీ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీల్లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. రైతులు ఇప్పటికే వందల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చారు. సుమారు 20 రోజులు అవుతున్న ఆ ధాన్యం గురించి అధికారులు పట్టించుకోవడం లేదు. ఒక పక్క ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చూసి ముమ్మరంగా ధాన్యం కొంటున్నామని చెబుతున్నారు. కానీ గ్రామీణ స్థాయిలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారు. తద్వారా రైతులు ప్రైవేట్ వ్యాపారులను సంప్రదిస్తున్నారు. దీంతో చాలా మంది రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తుంది.




జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

VTV Vijayam TV

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవీ , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్




# మృతుల కుటుంబాలకు అండగా మంత్రి పువ్వాడ

- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు
- కుటుంబానికి రూ.5వేల తక్షణ సాయం ప్రకటించిన మంత్రి పువ్వాడ
- ఐదు కుటుంబాలకు మొత్తం రూ.25వేలు పంపిణీ

**(ఖమ్మం -విజయం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం చిమ్మపుడి, కోయచలక గ్రామానికి చెందిన తెరాస కార్యకర్తల మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలియజేశారు. చిమ్మపుడి గ్రామానికి చెందిన మొహమ్మద్ జాని, ఇటీవలే మృతి చెందిన ఫకీర్ సాహెబ్, కోయచలక గ్రామానికి చెందిన గుంటి రామకృష్ణ, దార్ల మరియమ్మ, పెరుమాల్లపల్లి జయమ్మ మృతికి చింతిస్తున్నమని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. వారి కుటుంబానికి తక్షణ సహాయం క్రింద కుటుంబానికి రూ.5 వేల రూపాయల నగదును ప్రకటించారు.
ప్రకటించిన ఆయా నగదును మంత్రి పీఏ రవికిరణ్ చేతుల మీదగా



ఆయా ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున మొత్తం రూ.25వేలు మంత్రి రవి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుత్తా రవి, నాయకులు దొంతి సత్యనారాయణ, తెరాస మండల అధ్యక్షుడు వీరు నాయక్, సర్పంచ్ మాదంశెట్టి హరి ప్రసాద్, పూర్ణ చందర్, మెళ్లచేరువు బిక్షమయ్య తదితరులు ఉన్నారు.

## రోటరీ లిమ్ సెంటర్ ఆధ్వర్యంలో

# ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ...

- రోటరీ క్లబ్ గవర్నర్ ను సన్మానించిన క్లబ్ మెంబర్స్.
- రోటరీ క్లబ్ సేవలు అమోహం మరియు మరువలేనివి గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి.

**(ఖమ్మం-విజయంన్యూస్):** రోటరీ క్లబ్ ఆర్ఐ 3150 గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి ఖమ్మం పర్యటనలో భాగంగా గట్టయ్య సెంటర్ ఎన్ఎస్పి రోడ్డు రోటరీ లిమ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన క్లబ్ మెంబర్స్ సమావేశంలో మాట్లాడుతూ రోటరీ సేవలు మారుమూల ప్రాంతానికి మరియు ఏజెన్సీ ఏరియా కు అందించడం హర్షనీయమని . ఈ సంస్థ




నుండి మరెన్నో సేవలను ప్రజలకు అందించడం చెప్పుకో దగ్గ విషయమని, ఈ సంస్థ ముందుకు నడవడానికి క్లబ్ నెంబర్స్ ఒక సహాయ, సాహసకారాలు అందించడం సంతోషకరమని, ఇక ముందు ముందు కూడా అందించాలని కోరారు. ఎంతోమంది నిరుపేదలను చేరదీసిందని, ఈ సంస్థ నుండి ఇంకా ఎంతో మంది నిరుపేదలకు ఉపాధి కల్పించి వారికి జీవనోపాధి కల్పించాలని సూచించారు . భారీ కార్యక్రమాలను చేపట్టి నెంబర్ వన్ స్థానంలో ఉంచాలని ఆకాంక్షించారు. పదిమందికి ఉపయోగపడుతూ పదిమందిని కలుపుకుంటూ పోతూన సంస్థ యొక్క గొప్పదని గౌరవంగా చాటి చెప్పాలని పేర్కొన్నారు. నూతనంగా ఆరుగురు సభ్యులను చేర్చుకోవడం జరిగింది . మరికొందరు ముందుకొచ్చి రోటరీ క్లబ్ సంస్థ చేస్తున్న కార్యక్రమానికి చేయూతనిచ్చి భాగస్వాములు అవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పదిమందికి 40,000 విలువ గల కృత్రిమ పాదాలు, 5 సైకిల్‌లు, 5 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు . ఈ




కార్యక్రమంలో అధ్యక్షులు వి.జగన్నాథం , పిడిజి మల్లాది వాసుదేవ్, కార్యదర్శి పాషా, దొడ్డపనేని సాంబశివరావు, కాళ్ళ పాపారావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు. నేటితో స్థాపించి 30 సంవత్సరాల అయిందని ఇప్పటివరకు 13వేల మందికి కృత్రిమ కాళ్లను అందజేశారని ఉమ్మడి రెండు రాష్ట్రాల్లో కూడా రోటరీ లింబ్ సెంటర్ సంస్థ పనిచేస్తుందని పేర్కొన్నారు.



## యవత్ దేశానికి ఆదర్శప్రాయుడు

# అంబేద్కర్: ఎమ్మెల్యే సండ్ర

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే.
- అంగరంగ వైభవంగా నిర్వహించిన వేడుక.
- కళ్యాణ్ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**తల్లాడ నవంబర్ 01 విజయం న్యూస్:** తల్లాడ మండలం, నారాయణపురం గ్రామంలోని ఇందిరానగర్ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నారాయణపురం ఇందిరానగర్ వాసులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని వారిని కలవగా 70 వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. దళిత జాతి స్ఫూర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి తలాడ రింగ్ సెంటర్ వద్ద ఘన స్వాగతం పలికి నారాయణపురం ఇందిరా నగర్ వరకు జై భీమ్ జై భీమ్ నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. దళితుల అభ్యున్నతికు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధుతో సాధికారత కొరకు సాకారం చేస్తుందని అన్నారు. దళితుల ఆత్మగౌరవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును నూతన సచివాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టి అరుదైన గౌరవాన్ని ఇవ్వడంతో పాటు ఢిల్లీలోని పార్లమెంటుకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టాలని పోరాటం చేస్తుందని అటువంటి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. విగ్రహం ఏర్పాటుతో కాలనీ వాసులకు బాధ్యత మరింత పెరిగిందని సూచించారు. విగ్రహం ఏర్పాటుకు సహకరించిన గ్రామ ప్రజలకు యువతకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు అధికారులు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకు చేసిన సేవలు భారత ప్రజల పట్ల చూపించిన అత్యున్నత అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం మండలంలోని పలు పంచాయతీలలో సంబంధించిన కళ్యాణ్ లక్ష్మి, సీఎం ఆర్ ఎఫ్,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల పిల్లకు స్వయంగా వెళ్లి తన సొంత ఖర్చులతో చీరను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, ఎస్సై సురేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారి నవ్య కాంత్, ఎంఈఓ దామోదర ప్రసాద్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, దుపాటి భద్రరాజు, ఏపూరి వెంకటేశ్వరరావు, మండల నాయకులు సర్పంచులు నారాయణపురం గ్రామవాసులు విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు ,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన

# జెడ్పీటిసి పాశం నరసింహారావు

**మణుగూరు నవంబరు 01 (విజయం న్యూస్):** పేదల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని వారికి అన్ని విధాల ఆదుకునేందుకు కెసిఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహ రావు అన్నారు గురువారం నాడు మణు గూరు మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడుతూ అత్యంత నిరుపేదలైన ప్రజలు తమ పిల్లల వివాహాల సమయంలో అయ్యే ఖర్చులు వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గుర్తించిన కేసీఆర్ వివాహ సమయంలో ఎంతో ఆసరాగా ఉపయోగపడే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టి ఎంతో అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీపీ కారం విజయ కుమారి మండల తహసిల్దార్ కె నాగరాజు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బి ఆర్ ఎస్ మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, బొలిశెట్టి నవీన్, మహిళా నాయకులు రమాదేవి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొడదాం..

## ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్...

**మణుగూరు డిసెంబర్ 01 (విజయం న్యూస్):** జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ..ది గాడ్ థెరిస్సా మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సెంటర్లో జరిగిన కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అవగాహన పెంపొందించుకోవాల న్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదన్నారు. జాగ్రత్తగా ఉండడం ద్వారా దాన్ని నిర్మూలించవచ్చన్నారు. ఏరియా ఆసుపత్రిలో ఐసిటిసి సెంటర్లో చితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. గర్భిణీ స్త్రీలు మూడు నెలలకు ఓసారి పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల భర్తలకు కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు అన్నారు. వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు నరేష్ వీర శేఖర్ దేవి ది గాడ్ థెరిస్సా మహిళా మండలి ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి ఫీల్డ్ వర్కర్ నాగేంద్ర వెంకటరాణి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# అయ్యప్ప మాలదారులకు అన్న ప్రసాదం ఏర్పాటుచేసిన ముస్లిం సోదరులు

**(సత్తుపల్లి-విజయం న్యూస్):** సత్తుపల్లిలోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం అయ్యప్ప మాలదారులకు సత్తుపల్లి కి చెందిన ముస్లిం సోదరుడు ఎండి షాకీర్ ఆయన కుమారులు కమల్ పాషా, రహమత్ పాషాలు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. సత్తుపల్లి కి చెందిన మోటార్ సైకిల్ మెకానిక్ ఎండి షాకీర్ ఆది నుంచి సేవ భావం కలిగిన వ్యక్తి కాగా, ఆయన కుమారులను అదే బాటలో పయనించేలా తీర్చిదిద్దారు. ఈ క్రమంలోనే కమల్ పాషా రహమత్ పాషాలు ఓ పక్క వ్యాపారం చూసుకుంటూనే మరోపక్క తమ వంతు బాధ్యతగా సమాజసేవ అందిస్తున్నారు. ప్రతి ఏడాది రంజాన్ ఉపవాసాల్లో హిందువులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్న నేపథ్యంలో తాము కూడా అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ ఏర్పాటు చేయాలని భావించి ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెరాస నాయకుడు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం షాకీర్ ఆయన కుమారులు ఏర్పాటుచేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మత సామ్రాస్యాన్ని ముస్లిం సోదరులను దయానంద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ద్రోణం రాజు మల్లికార్జున శర్మ, దురిశేటి శ్రీనివాస్, పోలిశెట్టి శివకుమార్, భీమిశెట్టి శ్రీనివాస్, అహ్మద్ వంగర రాకేష్, ఫణి, ఇల్లందు పట్టణానికి చెందిన రమేష్ గురుస్వామి బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అన్న ప్రసాద దాతలను అతిథిగా విచ్చేసిన డాక్టర్ దయానంద్ విజయకుమార్కి శాలువా కప్పి సత్కరించడమైనది.







# ఎమ్మెల్యే కందాళకి ఘన స్వాగతం పలికిన కామంచికల్ గ్రామ ప్రజలు

- ఎమ్మెల్యే కందాళ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలోకి 150 కుటుంబాలు చేరిక

**(ఖమ్మం రూరల్-విజయం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామ సర్పంచ్,వార్డు మెంబర్లు కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో తెరాస పార్టీలోకి చేరారు.ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెరాస తీర్థం పుచ్చుకున్నారు.అంతకంటే



ముందుగా కామంచకల్ వచ్చిన ఎమ్మెల్యే కు గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జడ్పిటిసి ప్రసాద్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు వేముల వీరయ్య, భాష బోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు

# కందాళ వికలాంగుల మద్దతు

**(కూసుమంచి-విజయం న్యూస్):** కూసుమంచి,నేలకొండపల్లి,ఖమ్మం రూరల్, తిరుమలాయపాలేం మండలాల వికలాంగులు క్యాంప్ కార్యాలయంలో పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రపంచ



వికలాంగుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీంతో వారికి మండలానికి రూ.20వేల చొప్పున అర్థిక సహాయాన్ని అందించారు.దీంతో వికలాంగులు పాలేరు ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

- అభివృద్ధి, సంక్షేమ పథకాల పై దృష్టి సారించండి
- అధికారులతో సమీక్ష సమావేశంలో సూచించిన ఎమ్మెల్యే కిందా

**(కూసుమంచి-విజయం న్యూస్):** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పాలేరు ఎమ్మెల్యే కందాల పెందర్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖ, ఎమ్మార్వో, ఎంపీడిఓ అధికారులతో రివ్యూ



మీటింగ్ నిర్వహించిన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రభుత్వ పనులపై సమీక్ష చేశారు. ప్రజా ప్రయోజనాల నిమిత్తం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బానోతు శ్రీనివాస్ నాయక్, బోడ మంగీలాల్ వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు.

# పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్‌కు నివాళులు

**(ఖమ్మం-విజయంన్యూస్):** ఖమ్మం నగరంలో గురువారం మయూరి సెంటర్ అమరవీల స్తూపం దగ్గర ముదిరాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమనాయకుడు పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ కు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోరుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో మాటలకందని చురుకైన పాత్ర పోషిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నా ముదిరాజు జాతి బిడ్డలకు మనుగడ ఉందని నా ప్రాణం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాదులు కావాలని తన చేతిలో ఉన్న తుపాకీతోనే కాల్చుకొని జై తెలంగాణ జై ముదిరాజు అంటూ నేలకొరిగిన తెలంగాణ మలిదశ పోలీస్ కృష్ణయ్యకి ముదిరాజ్ మహాసభ జిల్లా అధికార ప్రతినిధి బైరి బలరాములు పోలీసులు అంటే తప్పు చేసిన వారి చేతికి సంకెళ్లు వేసేవారు కాదు తన చేతిలో ఉన్న రివాల్వలతో కాల్చుకొని గొప్ప త్యాగదనులు అని నిరూపించిన గొప్ప వ్యక్తి పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఐక్య వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు దోరెపల్లి శ్వేతా (58వ డివిజన్ కార్పొరేటర్ ), ముదిరాజ్ సంఘ పెద్దలు ఫౌండర్స్ కాశాబోయిన అనంతరములు,పిట్టల నాగేశ్వరావు, మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఇదుల వీరభద్రం, తవడబోయిన కృష్ణ ముదిరాజ్, గంగారాబోయిన మురళి, వెంగంపల్లి సురేష్ , లింగనబోయిన సతీష్, కనకయ్య, సుధాకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

**ఏన్కూరు, డిసెంబర్ 1(విజయం న్యూస్):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను ఇంటర్నల్ ఆడిట్ బృందం పరిశీలించింది. గురువారం మండల పరిధిలోని జన్నారం, గార్లఒడ్డు గ్రామాల్లో జరిగిన పలు



ఉపాధి పనులను ఈ బృందం పరిశీలించింది. జరిగిన పనుల నాణ్యత, కూలీల చెల్లింపులు తదితర వాటికి సంబంధించిన రికార్డులను బృందం సభ్యులు పరిశీలించారు. 2017, 2018 సంవత్సరాలకు సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులతో పాటు మండల అధికారులు, ఉపాధి హామీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

**ఏన్కూరు, డిసెంబర్ 1(విజయం న్యూస్):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో



ఏన్కూరులో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణకు అందరూ సహకరించాలని కోరారు. ఎయిడ్స్ నివారణ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివరాజు, ఆరోగ్య సిబ్బంది దుర్గాప్రసాద్, జయమ్మ, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి

- **సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, డిసెంబర్ 1:** జిల్లాలో క్రొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం, స్వీప్ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు అందించాలని, ఓటరు జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ 17 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కోసం ముందస్తుగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించిందని, వారికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఓటు హక్కు వస్తుందని, ఇక పై ప్రతి సంవత్సరం 4 సార్లు(జనవరి 1, ఏప్రిల్ 1 జూలై 1, అక్టోబర్ 1) ఓటర్ జాబితా అప్ డేట్ అవుతుందని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి నూతన ఓటర్ల నమోదు చేపట్టాలని ఆయన తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించే సమయంలో 17 సంవత్సరాలు నిండిన వారి వివరాలు, కుటుంబాల్లో మరణించిన సభ్యుల వివరాలు, వివాహమైన వారి వివరాలు, ఉపాధి దృష్ట్యా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలు సేకరించాలని అన్నారు. జిల్లాలో విద్యాసంస్థల్లో 31,550 మందిని గుర్తించి, ఇప్పటికి 8,547 మంది నుండి ఫామ్-6 ను స్వీకరించినట్లు, మిగతా అందరి నుండి ఫామ్-6 స్వీకరించాలన్నారు. కళాశాలల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతివారం రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారి నుండి అభ్యంతరాలు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈఆర్ఓ స్థాయిలో సూపర్ చెక్ చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారా యణ, ఎస్డీసి దశరథ్, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# ఉల్లాసంగా... ఉత్సాహంగా..

- **ఉర్రూ తలూగించిన ఆర్జేసి డిగ్రీ విద్యార్థుల ఫ్రెష ర్స్ వేడుక**
- **విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి: కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**

**(ఖమ్మం-విజయం):** స్థానిక ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెష ర్స్ డే వేడుక గురువారం ఖమ్మం ఎం.బి.గార్డెన్స్ లో ఆద్యాంతం ఉల్లా సంగా,ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు ప్రదర్శించిన ఫోక్, బ్రేక్,జానపద, కూచిపూడి,తెలంగాణా సంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులు చప్పట్లు,ఈలలతో తమ జోష్ చాటారు.కార్యక్రమానికి అతిధిగా ఎస్.బి.ఐ.టి, ఆర్జేసి విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి, మంచి నడవికను అలవర్చుకోవాలన్నారు. తల్లి దండ్రులు, అధ్యాపకులు, పెద్దల పట్ల గౌరవ భావంతో మెలగాలని సూచించారు. ఇప్పటివరకు వేలాది మంది కళాశాల విద్యార్థులు ప్రభుత్వ అధికారులుగా,బ్యాంకర్లుగా, సైంటిస్టు లుగా స్థిర పడినారని,ఇదే ఒరవడిని ప్రస్తుత విద్యార్థులూ కొనసాగించాలని ఆకాంక్షించారు.దీనికి నిరంతరం క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అదేవిదంగా సామాజిక స్పృహ కలిగి సమాజంలో జరిగే చెడును వ్యతిరేకిస్తూ మంచిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అదే విదంగా తాము వృద్దిలోకి వచ్చేందుకు స్నేహితులను పెంచుకోవాలని తెలిపారు.అనంతరం ఆర్మీ బిఎస్ఎఫ్‌కు ఎంపికైన కళాశాల ఎన్.సీ.సీ. క్యారెట్ పి.శివ ప్రసాద్‌ను కృష్ణ మెమెంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం. శివ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఎస్.బి. ఐ.టి. ఎం బీ ఏ హెచ్ ఒ డి డా. ఎ వివి శివ ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

# సి.పి.యస్. రద్దు కేసిఆర్ ద్వారానే సాధ్యం

- **మీట్ టు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సి.పి.యస్. విధానం రద్దు చేయాలని కోరుతూ పాలేరు ఎమ్మెల్యేకి వినతి**



**(కూసుమంచి, విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న లక్షా డెబ్బై ఆరువేల సి.పి.యస్. ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల ఆకాంక్ష సి.పి.యస్. విధానం రద్దు అనేది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వానికి శ్రీకారం చుట్టిన ఉద్యోగుల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి కేసిఆర్ ద్వారానే సాధ్యమని సి.పి.యస్. ఉద్యోగ కుటుంబాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర సి.పి.యస్. ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ అన్నారు. ఇటీవల కాలంలోనే రాజస్థాన్, చత్తీస్‌గఢ్, జారండ్,పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల్లో సి.పి.ఎస్. విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించడం శుభపరిణామమని, అదే బాటలో సి.పి.యస్. రద్దుకు తమిళనాడు, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని, మన రాష్ట్రంలో సి.పి.యస్. ఉద్యోగులకు ఇప్పటికే గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం సి.పి.యస్. విధానాన్ని రద్దు చేసి 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తుందని ఉద్యోగులు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవ చేస్తున్న ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో వారికి సామాజిక భద్రత కల్పిస్తూ పాత పెన్షన్ పునరుద్దరించాలని.. ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సి.పి.యస్. రద్దు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తూ పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని, ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సి.పి.యస్. రద్దుకు కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల కరుణాకర్, యరమల శ్రీనివాసరెడ్డి, టి. రంజిత్ రెడ్డి, ఎన్. లవన్ కుమార్, కె.రవీందర్, వై. శ్రీనివాసరావు. వంశీకృష్ణ టి.రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కృష్ణయ్య 13 వ వర్ధంతి

**బూర్గంపహాడ్,డిసెంబర్ 01(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు అధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి పోలీస్ కృష్ణయ్య అని కొనియాడారు.2009 నవంబర్ 29 వ తారఖున కెసిఆర్ ఆమర్ణ దీక్ష ప్రారంభం చేసి కెసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో మొదలైనప్పుడు ఆంధ్ర పెత్తం దారులు కుట్రలు పన్ని ఆ దీక్ష ను భగ్నం చేశారు.అవి చూసి విద్యార్థి నాయకుడు శ్రీకాంతాచారి పెట్రోల్ పోసుకొని కాల్చుకొని హాస్పిటల్ పాల్ అయ్యారు. ఇవ్వని కృష్ణయ్య చూసి చలించి పోయారు, ప్రభుత్వం ఉద్యోగంలో ఉన్న నేను అమరుడు అయితే ప్రభుత్వం కళ్ళు తెరుస్తుంది అని లైసెన్స్ రివాల్వర్ తో సెల్ టవర్ ఎక్కి జై తెలంగణా అని కాల్చుకొని అమరుడు అయ్యాడని పేర్కొన్నారు. ఆయన విగ్రహాన్ని టాంక్ బండ్ మీద పెట్టాలని బీసీ సంఘం నుంచి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాసరి సాంబ, విద్యార్ధి సంఘం అద్యక్షులు జమ్మి సాయి రామ్, వల్లేపు రోహిత్,మండల బీసీ నాయకులు మహంకాళి అనంత రాములు,నాగరాజు, బహుజన నాయకులు, ముత్తయ్య,రవి సతీష్ పాల్గొన్నారు.

## వనమా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ

**(కూసుమంచి -విజయం న్యూస్):** కూసుమంచి ఉన్నత పాఠశాలలో గురువారం మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కొత్తూరు కిషోర్ అధ్యక్షతన జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున జిల్లా అధ్యక్షుడు వనమా సూరి తమ వనమా ట్రస్టు ద్వారా 300 మంది విద్యార్థులకు నోట్స్ బుక్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా వనమా సూరి మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు



చేరాలన్నారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో 920 విద్యార్థులు ఉండటం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు. చుట్టూ ఐదు జిల్లాల్లో ప్రభ్వత్వ పాఠశాలల్లో ఇంత మంది విద్యార్థులు ఎక్కడా లేరన్నారు.ఆర్య వైశ్య సంఘం తరపున భవిష్యత్తులో చేయూత నందిస్తామన్నారు. టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులకు అవసరమైన అల్పాహారం సదుపాయం కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఇన్ చార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కుంకుమల మృత్యుంజయరావు, రేపాలశ్యామ్ సుందర్, జిల్లా కో కార్యదర్శ బోనగిరి రాజేంద్రప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దోసపాటి పూర్ణచంద్రరావు , ఖమ్మం డిస్టిక్ కౌన్సిల్ సభ్యులు, అధికార ప్రతినిధి వెంపటి రంగారావు , అర్వపల్లి రామక్రిష్ణ, జోన్ చైర్మన్ కోశాధికారి ఓలేటి కోటేశ్వరరావు, కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కోశాధికారి ఇతర సభ్యులు పాల్గొన్నారు.




# నర్సింగ్ కళాశాలను "తిరుమలాయపాలెం" మండలంలో ఏర్పాటు చేయాలి

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 1 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కి వినతి పాలేరు నియోజకవర్గంలో కొత్తగా మంజూరు అయిన నర్సింగ్ కళాశాలను తిరుమలాయపాలెం మండలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ని కలిసి మెమోరాండం అందజేశారు ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ విషయాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు అనంతరం వక్తలు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం రాష్ట్రంలోనే పారిశ్రామి కంగా అభివృద్ధిలో వెనకబడి ఉన్న సంగతి అందరికి తెలిసిందే పాలేరు నియోజకవర్గంలో మూడు మండలాలతో పోలిస్తే అభివృద్ధిలో వెనుకబడి ఉన్నది ఇప్పటికైనా పాలేరు శాసనసభ్యులు స్పందించి తిరుమలయ పాలెం మండలంలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు కృషిచేసి అభివృద్ధికి సహకరించాలని చెప్పి పలువురు కోరారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల సాధన కమిటీ కన్వీనర్ కొమ్ము శ్రీను, గౌరవ అధ్యక్షులు కొండబాల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, ఎంపిటిసి పాప టిడిపి మండల అధ్యక్షులు నామా ప్రసాద్,



సిపిఎం పార్టీ మండల నాయకులు కొలిచలం స్వామి, తుళ్లూరు నాగేశ్వరరావు, అంగిరేకుల నరసయ్య, టిడిపి మండల అధ్యక్షుడు వాలూరి సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి మండల నాయకులు అన్న భక్తుల కృష్ణ, సిపిఐ నాయకులు సిపిఐ ఎంఎల్ నాయకులు గొర్రెపాటి రమేష్, షబ్బీర్, కొమ్ము వీరబాబు, ఎంపీపీ బోడా మంగీలాల్, భాష బోయిన వీరన్న, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మోహన్, నాయకులు చింతిరాల నాగభూషణం, సిపిఐ ఎంఎల్ నాయకులు పాల్గొన్నారు.

# పాల్వంచలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**పాల్వంచ:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ మండలంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కిన్నెరసాని, రాజాపురం, పూసలతండా, కోడిపుంజులవాగు, సూర్యాతండా, దేవుజ్యా తండా, తోగ్గూడెం తండా, తోగ్గూడెం, జగన్నాథపురం, నాగారం కాలనీ, రంగాపురం, కేశవాపురం, సీతానగర్ కాలనీ, బస్వతారక కాలనీ, వీరూనాయక్ తండాలను సందర్శించారు. ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యంతో









బాధపడుతున్న పలువురిని పరామర్శించారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఆపదలో అండగా ఉంటాననే భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న నూతన జంటలను ఆశీర్వదించి, పట్టువస్త్రాలను కానుకగా అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, తెరాస రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, ఎం.డీ. రజాక్, జాలె జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, ఇజ్జగాని రవిగౌడ్, చింతా నాగరాజు, ఆవుల మధు, తుమ్మల శివారెడ్డి, కొంగర అప్పారావు, తాళ్లూరి షణ్ముఖ చారి, తాంద్ర నాగబాబు, దేవరగట్ల ప్రసాద్, సర్పంచులు కోరెం అర్జున్ రావు , సాధునాయక్, ఎంపీటీసీ అజ్మీరా నేజీ, ఉపసర్పంచ్ అప్పారావు తదితరులు ఉన్నారు.

# అయితం వెంకటేశ్వర్లుకి నివాళ్ళు అర్పించిన భట్టి విక్రమార్క సతీమణి

- **అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఘన నివాళి**

**(మధిర-విజయం న్యూస్):** సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు పెద్దలు పూజ్యులు ఐతం వెంకటేశ్వర్లు ఖమ్మంలో తుదిశ్వాస విడువగా సమాచారం అందుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతిమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి నెంబర్, ఖమ్మం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జావిద్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ కన్వీనర్ దాసరి దానియేలు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు కర్ణాటి రామారావు, నిడమానూరి వంశీ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



అద్దంకి రవికుమార్, భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొని పార్థివదేహానికి నివాళులు అర్పించారు.



## తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ లభ్యం

**ఇచ్చోడ డిసెంబర్ 01 (విజయం న్యూస్):** ఇచ్చోడ మండలం ధరంపూరి గ్రామానికి చెందిన సోయం జ్ఞానేశ్వర్ తప్పిపోయాడు. ఆయన తండ్రి శ్యాంరావ్ గత వారం రోజుల నుండి తమ కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన అతని జాడ తెలియలేదని ఆయన తండ్రి సోయం విశ్వనాథ్ అన్నారు. దయచేసి ఎక్కడైనా ఎవరికైనా కనిపిస్తే ఈ నంబర్ లకు ఫోన్ చేసి తెలుపాలని కోరారు. 8121160879. 9177542808. 9676277061 అయితే దస్తురాబాద్ మండలం ఎర్రగుట్ట గ్రామంలో అతని ఆచూకీ లభించడంతో ఆయనను స్థానిక పోలీసులు ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## గ్రామ బహిష్కరణ..రాజ్యాంగ విరుద్ధం

- ఆదివాసి సీనియర్ నాయకుడు పూనెం సాయి

**నూగురు వెంకటాపురం,నవంబర్ 1(విజయం న్యూస్):** ఎర్రబోరు గ్రామ ఆదివాసీలను గ్రామ బహిష్కరణ చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆదివాసీ సీనియర్ నాయకుడు పూనెం సాయి దొర అన్నారు. ఆదివాసి యువ నాయకుడు మడకం రవి అధ్యక్షతన నూగురు కాలనీలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో దొర పాల్గొని మాట్లాడారు. 5వ షెడ్యూల్ ప్రకారంగా అడవి, నీరు, భూమిపై సర్వ



హక్కులు ఆదివాసిలయేనని అన్నారు. ఆదివాసులను గ్రామ బహిష్కరణ చేసే నైతిక హక్కు తెలంగాణ ప్రభుత్వానికి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవి హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి ఆదివాసీలందరూ అడవి హక్కు పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల నుండి రాజకీయ పార్టీలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఆదివాసులకు పోడు హక్కు పత్రాలను ఇస్తానని,ఇప్పుడు హామీని బురదలో కలిపారని ఆరోపించారు. ఎర్రబోరు గ్రామ ఆదివాసీల గ్రామ బహిష్కరణ వెనక్కి తీసుకోవాలన్నారు. ఆదివాసు లకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బాబు, పార్ధు, మోహన్ సూర్యం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- అక్రమ లే అవుట్‌లలో ఫ్లెక్సీలో ఏర్పాటు
- పంచాయతీ కార్యదర్శు పై మండిపడ్డ : డి ఎల్ పి ఒ

**ఇచ్చోడ డిసెంబర్ 01 (విజయం న్యూస్):** అక్రమ లే అవుట్లు వేస్తే ఉపేక్షించబోమని గురు వారం డిఎల్పిఓ ధర్మారాణి హెచ్చరించారు. ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్ గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేసిన లేఅవుట్లను మండల పంచాయతీ అధికారి రమేష్, గ్రామ సర్పంచ్ చాహకటి అభిమాన్యు, పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్ తో కలిసి పరిశీలించారు. అక్రమంగా వెలసిన లేఅవుట్ లలో గ్రామపంచాయతీ సిబ్బందితో ఫ్లెక్సీలను పెట్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఎవరైన అక్రమంగా లే అవుట్లను ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అలాగే ఇంతకు ముందే




చెప్పాను కదా వారికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్ పై డిఎల్పిఓ మండిపడ్డారు. వెంటనే బ్లేడు ట్రాక్టర్ ను పిలిపించి అక్రమంగా లేఅవుట్లలో వేసిన రోడ్లను తొలగించాలని సూచించారు. లేనియెడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# రెవిన్యూ శాఖలో.. రింగ్ మాస్టర్

- ఉద్యోగం చిన్నది..పనులు పెద్దవి.
- నకిలీ పత్రాల తయారీలో సిద్ధహస్తుడు.
- గిరిజన సంఘాల డిమాండ్ తార్ మార్.
- సామాన్యుడి నోట..అదే మాట.
- జిల్లా వరకు హవా ఉందా..?

**నూగురు వెంకటాపురం,డిసెంబర్ 1(విజయం న్యూస్):** గత కొద్ది రోజుల క్రితం భూమి బదిలీ నియంత్రణ చట్టం (ఎల్.టి.ఆర్) ప్రకారం మండల కేంద్రంలోని వలస వచ్చిన గిరిజనేతరులకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) వారి నుండి నోటీసులు రావడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సంరక్షణకై ప్రత్యేక చట్టాలు, హక్కులు వారికి రాజ్యాంగబద్ధంగా కల్పించబడ్డాయి. అదేవిధంగా స్థానిక గిరిజనేతరులయితే ఈ ప్రాంతంలో జీవించవచ్చని చట్టం చెబుతుంది. అది కూడా ఈ ప్రాంతం వాసుల మేనని వారు నిరూపించు కోవలసిన అవసరం ఉంది. ఈ ప్రాంతం వాసులయితే వారికి సెటిల్మెంట్ పట్టాలు ఉంటాయి. ఆ సెటిల్మెంట్ పట్టాలను ఐ.టి.డి.ఏ కోర్టులో చూపించి నిర్దోషులుగా ఆపద నుండి బయట పడవచ్చు. లేదంటే అక్రమ వలసదారులుగా గుర్తించి ఏజెన్సీ నుండి పంపించే విధంగా అధికారులు చర్యలు చేపడతారు. ఈ సమస్యను అధిగమించాలంటే వారికి సెటిల్మెంట్ పట్టా ఉండాలి. ఈ మధ్య కాలంలో ఆ పట్టాలను ఇస్తానంటూ మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఓ ఉద్యోగి చేస్తున్న హడావిడి వెలుగులోకి వచ్చింది.

ఉద్యోగి నిర్వహిస్తున్న విధుల తీరుపై మొదటినుండి ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. విధి నిర్వహణలో ఇతగాడు ఉన్నాడంటే ఏదో ఒక భూటకానికి తెర లేపుతున్నాడని చాలామంది భావిస్తారు. ఎందరో బడా బాబులకు వెన్ను కాసి అక్రమ కార్యాలను సక్రమంగా చేసిన పనులలో ఇతడిది కీలక హస్తంగా చెబుతుంటారు. మాన్యువల్ ఫహానిలో పోర్జరీ సంతకాలు చేసి నకిలీ ఫహానిలకు ఆయుష్ పోసిన సంజీవని వంటివాడిగా ఇత గాడిని అభివర్ణిస్తుంటారు. భూ ప్రక్షాళనలో అక్రమ పట్టాలకు సక్రమంగా ప్రాణం పోసిన చరిత్ర ఇతగాడికి ఉందని మండల వ్యాప్తంగా చర్చ ఉంది. ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రస్తుతం వరకు వందల సంఖ్యలో ఇతగాడి తీరుపై ఆరోపణలు ఎన్నో వెల్లువెత్తుతున్నాయి.

### ఉద్యోగం చిన్నది.. పనులు పెద్దవి:

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఏటూరునాగారం నుండి వలసదారులకు వచ్చిన నోటీసులను అధిగమించేందుకు రెవిన్యూ శాఖలోని ఓ చిరు ఉద్యోగి చేస్తున్న ప్రయత్నాలు అందరిని అబ్బుర పరు స్తున్నాయి. ఆ బాధితులు చొరబాటు దారులు కాదని నిరూపించు కోవాలంటే 1970 నాటి సెటిల్ మెంట్ పట్టా అవసరం ఉంది. ఆ పట్టాలు ఎవరికి లేవని తెలుసుకున్న ఉద్యోగి వాటిని సృష్టించేందుకు పైకం పుచ్చుకొని తయారీకి సిద్ధపడినట్లు కథనాలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమి విస్తీర్ణాన్ని బట్టి ఒక్కొక్కరి నుండి 50,000 మొదలు1,00,000 రూపాయలు దండుకుని అవినీతికి పాల్పడు తున్నట్లు మండల వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. ఇతడి గూర్చి తెలుసుకున్న అక్రమార్కులు దర్జాగా వ్యాపారాలను నడిపేందుకు సన్నద్ధం అవుతున్నారు. అక్రమార్కుల కలలను సాకారం చేసుకునేం దుకు కేరాఫ్ అడ్రస్‌గా ఇతగాడు మారాడని ప్రముఖులు చెప్పుకొస్తున్నారు.

### నకిలీ పత్రాల తయారీలో సిద్ధహస్తుడు:

పూర్వం నుండి ఆధునికం వరకు ఇతగాడి దగ్గర లభించని పత్రాలు లేవని మండలంలోని ప్రముఖ వ్యక్తులు కొందరు చెబుతున్నారు. గతంలో ఉన్న నకిలీ హక్కు పత్రాలను ఆధారంగా మలిచి భూ ప్రక్షాళనలో తెలంగాణ పాస్ పుస్తకాలను ఇప్పించినాడనే వార్త మండల వ్యాప్తంగా చక్కర్లు కొడుతుంది. దీన్ని బట్టి నకిలీ పత్రాల రూపకల్పనలో ఇతగాడి హస్తం ఎంత ఉందో అర్థం అవుతుంది.

### గిరిజన సంఘాల డిమాండ్ తార్ మార్:

ఏజెన్సీ ప్రాంతంలో వలస గిరిజనేతరుల దోపిడీపై చేస్తున్న గిరిజన సంఘాల పోరాటం రెవిన్యూ కార్యాలయంలోని రింగ్ మాస్టర్ దెబ్బకు

**రెవెన్యూ శాఖలో ఉద్యోగం చిన్నది అవ్వడంతో బదిలీకి అవకాశం లేదు. ఏళ్ల తరబడి ఉద్యోగం విధులు నిర్వర్తిస్తూ ప్రతి అణువు తెలుసుకున్నాడు. కార్యాలయంలో ఎవరు ఎటువంటి వ్యక్తులో అతడికి తెలుసు. రెవిన్యూ "బాస్" కూడా ఇతగాడి మాటలు వింటాడంటూ ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నాడు. మాయమాటలతో బాస్ కళ్ళు గప్పి నకిలీ "కుల పత్రాలు" చేయించాడనే ఆరోపణలు ఎన్నో వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో వలస గిరిజనేతరులకు సెటిల్మెంట్ పట్టాలు సృష్టించేందుకు సిద్ధపడినట్లు ప్రచారం జరుగుతుంది.**

"తార్ మార్"అవుతుందని ప్రజల్లో చర్చ మొదలైంది. అదే జరిగితే ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా సంపాదించిన ఆస్తులను అడ్డుపెట్టుకొని చేసే అవినీతి పనులు ఆకాశాన్ని అంటుతాయి. కోర్టుకు కావాల్సినది కాగితాలే కనుక గిరిజన నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి రాబోయే




ప్రమాదాన్ని గుర్తించి ఎత్తుగడలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే బాగుంటుందని మేధావులు అభిప్రాయపడు తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ముప్పు సంభవించడం తథ్యమని చెబుతున్నారు.

### సామాన్యుడి నోట..అదే మాట:

ఒకసారి తప్పుడు మార్గంలో సంపాదనకు అలవాటు పడినవారు.. మరల అదే మార్గాన్ని అనుసరిస్తారనేది పెద్దలు చెప్పిన మాట. ఆస్తు లను కూడ పెట్టేందుకు అవినీతి పనులకు అలవాటు పడిన ఏ వ్యక్తి అయినా తేరాగా వచ్చే సొమ్ముకే మొగ్గు చూపుటం సత్యవాక్కు. గతంలో కూడా ఎన్నో అవినీతి పనులకు ఇతగాడు పూనుకున్నట్లు సమాచారం. ఆ క్రమంలోనే పై అధికారులకు పట్టుబడి శిక్షకు గురైనట్లు మండలంలోని అనేకమంది చెబుతున్నారు. మరల అటువంటి పనులకే పూనుకున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇతగాడి అవినీతి పనులకు కళ్లెం వేసి కట్టడి చేయాలని సామాన్యుడి నోట..వినిపిస్తున్న మాట.

### జిల్లా వరకు హవా ఉందా..?

మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పెత్తనం నడుస్తుందని ఇతగాడు మండల వ్యాప్తంగా హల్ చల్ చేస్తున్నాడని ఎందరో చెబు తున్నారు. రెవిన్యూ బాస్ ను సైతం తన గారడితో అక్రమ పనులకు అడ్డు తగలకుండా చేసుకుంటున్నట్లు ప్రగల్బాలు పలుకుతూ రెచ్చిపోతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

ఈ ప్రగల్బాలు ఇంతటితో ఆగకుండా జిల్లా అధికారులను కూడా తన చెక్కు చేతల్లో పెట్టుకున్నట్లు చెప్పుకోవడం విశేషం. ఈ మాటలను విన్న కొందరు అందరూ దొంగలే అన్నట్లుగా పెదవి విరుస్తున్నారు. ఇతగాడి భూటకం పనులకు స్వస్తి పలికే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.